## క్లుప్తంగా

### ఆలయంలో అన్నదానం



**గురజాల :** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి అన్నారు. స్థానిక పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మంగళవారం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అన్నదానం చేయడం మంచి ఆలోచన అని స్మైల్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్అధ్యక్షుడు గుండా కాశీవిశ్వనాధం, బండి రవికుమార్, కనకం హనుమంతరావు, చింతపల్లి కొండలు, నాగేశ్వరరావు, సాయి తదితరులున్నారు

### నేడు గడప గడపకు మన ప్రభుత్వం

**పేటసన్నెగండ్లలో..**

**కారెంపూడి:** మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో బుధవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి మంగళవారం సాయంత్రం తెలిపారు. అన్ని శాఖల మండల అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, క్షేత్రస్థాయి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా ఎంపీడీఓ కోరారు.

**చర్లగుడిపాడులో ..**

**గురజాల :** మండల పరిధిలోని చర్లగుడిపాడులో బుధవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, సీనియర్ నాయకుడు కావూరి అంజిబాబు, సర్పంచ్ బత్తుల ప్రసాద్‌లు తెలిపారు. ఉదయం 7గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు.

### రైతుల అభివృద్ధి కోసం వైఎస్సార్ జలకళ



**వెల్దుర్తి:** సీఎం జగన్ రైతుల పట్ల ఉన్న ప్రేమతో రైతులకు ప్రభుత్వమే ఉచితంగా బోర్లు వేసి వారికి కావాల్సిన విద్యుత్ కనెక్షన్, పైపులు, మోటారు ఉచితంగానే అందిస్తోందని ఎంపీపీ చింతా శివరామయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్లపాడు గ్రామంలో బోరు బావిని ప్రారంభించి మాట్లాడారు. మెట్ట భూముల్లో పంటలు పండించుకోవడానికి రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీరి అభివృద్ధి కోసం వైఎస్సార్ జలకళను తీసుకొచ్చి రైతుకు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తోట ఆంజనేయులు, చింతా ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు చింతా శ్రీనివాసరావు, బాదరయ్య, ఉప్పుతోళ్ళ ఏడుకొండలు, తోట శివ, తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇంటింటికి కుళాయి తాగునీరు

- జల్‌జీవన్ మిషన్ పథకం కింద ఇప్పటికే ప్రారంభమైన పైపులైన్ల పనులు
- 2024 నాటికి ఇంటింటికి నేరుగా తాగునీరు
- ఎమ్మెల్యే కాసు కృషితో జరుగుతున్న పనులు



పైపులైన్ల పనులు పరిశీలిస్తున్న అధికారులు



పైపులైన్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**దాచేపల్లి :** ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయి..నీటి కోసం ఇబ్బందులు పడే అక్కచెల్లెమ్మల వ్యధలు ఇక తొలగిపోనున్నాయి. గురజాల నియోజకవర్గం పరిధిలోని దాచేపల్లి నగర పంచాయతీలో రూ.16.50 కోట్లు, మండల పరిధిలో మరో 15 కోట్ల వ్యయంతో మంచినీటిని ఇంటింటికి సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో టెండర్లు పూర్తి చేసుకుని పనులు ప్రారంభించగా మరికొన్ని గ్రామాల్లో టెండర్లు ముగింపు దశలో ఉన్నాయి. 2024 నాటికి ఇంటింటి కృష్ణా నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ పనుల త్వరితగతిన పూర్తి అయితే అసలు మంచినీటి సమస్యే ఉత్పన్నం కాకుండా ఉంటుంది. స్థానిక శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

**ఇంటింటికి తాగునీరు....**

దాచేపల్లి నగర పంచాయతీలో 11,250 నివాసగృహాలున్నాయి. ఇక్కడి ప్రజలకు తాగునీరు అందించేందుకు అమృత్–2 ద్వారా రూ. 16.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఇప్పటికే నగర పంచాయతీలో 3వేల కుళాయిలు ఉండగా ఈ పనులు పూర్తి అయిన తరువాత మరో 8వేల కుళాయిలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నగర పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ఈ నిధులు మంజూరు చేయించారు. ఈ పనులకు సంబంధించిన టెండర్లు ముగింపు దశలో ఉన్నాయి. వారం రోజుల వ్యవధిలో టెండర్లు కూడా ముగుస్తాయని నగర పంచాయతీ అధికారులు చెబుతున్నారు.

**గ్రామీణ ప్రాంతాల్లో రూ. 15 కోట్లతో...**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి గ్రామంలో ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన వాటా కింద రూ15కోట్ల నిధులు మంజూరు అయ్యా. మండలంలోని పెదగార్లపాడు రూ1.75కోట్లు, తక్కెళ్లపాడు రూ70లక్షలు, కేసానుపల్లి రూ1.30కోట్లు, గామాలపాడు రూ1.48కోట్లు, శంకరపురం రూ15లక్షలు, రామాపురం రూ38లక్షలు, శ్రీనగర్ రూ.21.50లక్షలు, పొందుగల రూ47.40లక్షలు, శ్రీనివాసపురం రూ. 42.78, మాదినపాడు రూ 1.61కోట్లు, కొత్తూరు రూ 69.70లక్షలు, సారంగపల్లి అగ్రహారం రూ 57.93 లక్షలు, భట్రుపాలెం రూ 1,49 కోట్లు, కాట్రపాడు రూ. 45.30లక్షలు, ముత్యాలంపాడు రూ1,18కోట్లు, తంగెడ రూ.1.10కోట్ల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి. గ్రామీణ ప్రాంతంలో 9,450 నివాసగృహాలు ఉన్నాయి. మంజూరైన నిధులకు సంబంధించి పెదగార్లపాడు, రామాపురం, శ్రీనగర్, పొందుగల, శ్రీనివాసపురం, సారంగపల్లి అగ్రహారం, కాట్రపాడు, శంకరపురంలలో టెండర్ల పక్రీయ ముగియటంతో పైపులైన్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో పైపులైన్ల పనులు చేపట్టారు. కేసానుపల్లి, తంగెడ, ముత్యాలంపాడు, భట్రుపాలెం గ్రామాల్లో చేపట్టాల్సిన పనులకు త్వరలో టెండర్ల ముగియనున్నది. ఇప్పటి వరకు గ్రామాల్లో ఎక్కువగా బోర్ల ద్వారానే తాగునీటిని అందిస్తున్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన ఈ పనులు 2024 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులు పూర్తి అయితే తాగునీటి సమస్యలే ఇక వచ్చే అవకాశాలు లేవు.

**ఎమ్మెల్యే కాసు ప్రత్యేక చొరవ...**

ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పనిచేస్తున్నారు. అమృత్–2, జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించడం కోసం ప్రభుత్వ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వంకు పంపించారు. ఎమ్మెల్యే కాసు కృషితో రూ.31 కోట్ల నిధులు మంజూరు కావడంతో ఇంటింటికి తాగునీరు అందించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పలుమార్లు సంబంధిత శాఖ అధికారులతో ఎమ్మెల్యే కాసు సమీక్షలు జరిపి పనుల పురోగతిపై చర్చించారు. 2024 నాటికి పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.

### ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్నాం..



ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఉన్న ప్రత్యేక చొరవతో నగర పంచాయతీకి రూ.16.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు. నగర పంచాయతీలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ఎమ్మెల్యే కాసు ఎప్పటికప్పుడు ఈ పనులపై సమీక్షలు చేస్తున్నారు. ఇంటింటికి తాగునీరు అందించాలనేది దాచేపల్లి నగర పంచాయతీ ప్రజల చిరకాల కోరిక, ప్రజాభిష్టం మేరకు ఈ పనులు జరగడం సంతోషంగా ఉంది.

– కొప్పుల సుబ్బమ్మ, సాంబయ్య. నగర పంచాయతీ చైర్‌పర్సన్. దాచేపల్లి

### తాగునీటి సమస్యలు ఇక ఉండవు..



శ్రీనగర్ గ్రామంలో తాగునీటి కోసం రూ.21 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్ల ప్రక్రియ ముగియడంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. పనులు పూర్తి నాణ్యతతో చేస్తున్నాం. ఇంటింటికి తాగునీరు ఇవ్వడం వల్ల భవిష్యత్‌లో ఇక మంచినీటి సమస్యలు ఉండవు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చొరవతో ఈ పనులు జరగడం సంతోషంగా ఉంది.

– కూసం నాగిరెడ్డి. సర్పంచ్. శ్రీనగర్

### 2024 పనులు పూర్తి చేస్తాం..

జల్‌జీవన్ మిషన్, అమృత్–2 ద్వారా మంజూరైన నిధులతో ఇంటింటికి తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నాయి. ప్రతి ఇంటికి తాగునీటిని నేరుగా కుళాయి ద్వారా అందిస్తాం. 2024 నాటికి ఈ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

– అంగడి సోమయ్య. ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి

**ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి**



ప్రభుత్వ లబ్ధిదారురాలుకు అందిన సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే

**గురజాల :** జోరు వానలో సైతం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని చర్లగుడిపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారికి అందుతున్న సంక్షేమ ఫలాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గత ప్రభుత్వ పాలన బాగుందా..ఈ ప్రభుత్వ పాలన బాగుందా అని అడగ్గా ప్రజల నుంచి జగన్ పాలనే బాగుందని ప్రతి ఒక్కరూ హర్షం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా ఈ విధంగా ప్రతి గడపకు తిరిగిన దాఖలాలు లేవని కానీ నేడు మాత్రం రాష్ట్రంలో ప్రతి ఒక్క ఎమ్మెల్యే ప్రతి గడపకు తిరుగుతున్నారన్నారు. దీనిని బట్టీ చూస్తుంటే రాష్ట్రంలో సంక్షేమం బాగుందని అర్థమవుతుందన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరికి అర్హతను బట్టి వారికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), జడ్పీటీసీ ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, వై స్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, సీనియర్ నాయకుడు కావూరి అంజిబాబు, గ్రామ సర్పంచ్ బత్తుల ప్రసాద్,ముక్కంటం, మరియదాసు, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె అన్నారావు, గురజాల మార్కెటు యార్డు డైరెక్టర్ కె అంద్రెయ్య, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కె ప్రగతి కోటేశ్వరరావు, కో ఆప్షన్‌సభ్యుడు పీర్ అహ్మద్,నగర పంచాయతి చైర్మన్ పోలు పవన్మయివీరారెడ్డి, నీలం రాజు, సైదయ్య, తదితరులున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

**గురజాల :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా సచివాలయం–1, సచివాలయం –2 లను రూ.80 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన భవనాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామాల్లోనే పాలన అందించడం వల్ల ఎంతో మంది ప్రజలకు సులువుగా ఉందన్నారు. గతంలో ఏ చిన్న కార్యక్రమానికి అయినా మండల కేంద్రాలకురావల్సి ఉండేదని గంటల తరబడి సమయం వృద్ధా అయ్యేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో కూడా ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), జెడ్పీటీసీ ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, వైఎస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, సీనియర్ నాయకుడు కావూరి అంజిబాబు, గ్రామ సర్పంచ్ బత్తుల ప్రసాద్, ముక్కంటం , మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె అన్నారావు, బత్తుల తిమ్మరాజు, పోటు సాంబయ్య, దాచేపల్లి గురజాల మార్కెటు యార్డు డైరెక్టర్ కె అంద్రెయ్య, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కె ప్రగతి కోటేశ్వరరావు, కో ఆప్షన్‌సభ్యుడు పీర్ అహ్మద్, నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయివీరారెడ్డి, నీలంరాజు, సైదయ్య, తదితరులున్నారు.

# సమష్టికృషితోనే మండలాభివృద్ధి సాధ్యం

**ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

**రెంటచింతల:** ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖాధికారుల సమష్టికృషితోనే మండలాభివృద్ధి సాధ్యమని ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షపై, జగనన్న సురక్ష కార్యక్రమంపై మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో వివిధ శాఖలకు సంబంధించి వెనుకబడిన అంశాలపై చర్చించి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. భూ రీసర్వే, విద్య, వైద్య, ఉద్యానశాఖకు సంబంధించిన విషయాల్లో చేపట్టాల్సిన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లల వివరాలు సేకరించి వారికి పౌష్టికాహారం అందించేందుకు చర్యలను తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించి వాటి బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామలలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాలలో ప్రజలకు అన్నీ శాఖల అధికారులు అందరూ ఖచ్చితంగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, వివిధ శాఖాధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య సూచనలపై శిక్షణ గర్భిణులకు ఎంతో అవసరం



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్

**మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్**

**మాచర్ల:** ప్రతి మహిళా గర్భిణిగా ఉన్నప్పుడు వారికి ఆరోగ్యమైన సమస్యల పై ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాన్ని రామకృష్ణ సేవా సమితి, హైదరాబాద్ రామకృష్ణ మఠం, ఆర్యజనని ట్రస్టు ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం ఎంతో మంచి కార్యక్రమమని మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, కమిషనర్ ఈవి రమణబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణులకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిశువు పెరుగుదల, పుట్టుకతోనే ఆరోగ్యం కాపాడేందుకు కాబోయే తల్లులకు హైదరాబాద్ గైనకాలజిస్టు డా'' నిహారిక, న్యూట్రీషియన్ భవాని, మాధవి, మహేష్‌లు అవగాహన కార్యక్రమం జరిపారు. మాచర్ల రామకృష్ణా సేవా సమితి నిర్వాహకులు మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం 200ల మంది మహిళలకు అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. కార్యక్రమంలో ముప్పవరపు గాంధీ, పోలిశెట్టి పుల్లారావు, చింతలపూడి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

### వైఎస్సార్ బీమా కింద ఆర్థిక సాయం



**విజయపురిసౌత్:** మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో కేతావత్ దేవ్‌సింగ్ ఇటీవల మృతిచెందాడు. దీంతో మంగళవారం మాచర్ల ఎంపీడీఓ కోటేశ్వరావు మృతుని భార్య నాగమ్మకు మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్సార్ బీమా పథకం కింద నాగమ్మకు రూ.10వేల రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతావత్ శ్రీనునాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**మాచర్ల:** పట్టణంలోని ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ కార్యాలయం, విద్యుత్ శాఖ భవనంలో ఈ నెల 21న జరిగే విద్యుత్ లోక్ అదాలత్‌ను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈఈ జె హరిబాబు, డిఈ రామయ్యలు కోరారు. మంగళవారం వారు విద్యుత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు తెలిపారు. విద్యుత్ లోక్ అదాలత్‌ను సీజిఆర్ఎఫ్ చైర్మన్, జడ్జిస్ ఎస్ విక్టరీ ఇమ్మానీయేలు, ఫోరం సభ్యులు ఎస్ఈ ఆపరేషన్, గుంటూరు వారి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ నెల 21న శుక్రవారం ఉదయం 10.30 నుంచి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**21న మాచర్లలో విద్యుత్ అదాలత్**

**దుర్గి:** మాచర్ల డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారులు కోసం ఈ నెల 21న శుక్రవారం విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల కోసం (సి.జి.ఆర్.ఎఫ్, విజయవాడ) వారి ఆధ్వర్యంలో అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఈఈ జె హరిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. మాచర్లలోని చంద్రవంక బ్రిడ్జి ప్రక్కన ఉన్న విద్యుత్ భవన్‌లో ఉదయం 10గం''ల నుంచి మధ్యాహ్నం 1.30గం''ల వరకు అదాలత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.జి.ఆర్.ఎఫ్ చైర్మన్ జస్టిస్ ఎస్. విక్టర్ ఇమ్మానుయేల్ సంబంధిత ఫోరం సభ్యులు ఎస్ఈ ఆపరేషన్, గుంటూరు వారు పాల్గొంటారని తెలిపారు. మాచర్ల డివిజన్ పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

**దాచేపల్లి :** ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని జెడ్పీటీసీ మూలగొండ్ల కృష్ణకుమారి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముత్యాలంపాడులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కృష్ణకుమారి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలకు నిస్వార్ధకంగా సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వం పనితీరుపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, సర్పంచ్ నెమలికొండ వెంకటచారి, ఎంపీటీసీ పాస వెంకటనాగయ్య, తహసీల్దార్ టి. ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ శోభారాణి, మాజీ సర్పంచ్‌లు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, ప్రభుత్వ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

**విజయపురిసౌత్:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అభిమతమని మాచర్ల ఎంపీపీ బూడిద మంగమ్మ అన్నారు. మంగళవారం మాచర్ల మండలంలోని నాగులవరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హత ఉండి ఇంకా ప్రభుత్వ పథకాలు అందని వారి కోసం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వార ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. ఇప్పటికే 99 శాతం పథకాలు అర్హులకు అందించినట్లు వివరించారు. వంద శాతం లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటేశ్వరావు, డిప్యూటీ తహసీల్దార్ వాణి, ఎంఈఓ వేముల నాగయ్య, సర్పంచ్ గోగిరెడ్డి వెంకట్రావమ్మ వెంకటేశ్వరరెడ్డి, పంచాయితీ రాజ్ ఏఈ సురేంద్ర, ఆర్‌డబ్ల్యుస్ ఏఈ బాబునాయక్, మండల హార్టికల్చర్ అధికారి సురేష్, వ్యవసాయశాఖ అధికారి లక్ష్మారెడ్డి, శిశుసంక్షేమశాఖ అధికారిణి లీలావతి, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, సచివాలయం సిబ్బంది, జాతీయ ఉపాధీహామీ పథకం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, కమిషనర్ రమణ బాబులు

**మాచర్ల:** పల్నాడు జిల్లాలో పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే 15 సచివాలయాల్లో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి పథకాన్ని అందించేందుకు సర్వే నిర్వహించి వందలాది మందికి ఆయా పథకాలను ధృవీకరణ పత్రాలు అందించడం ద్వారా మున్సిపాలిటీ మూడో స్థానంలో ఉండడం ఎంతో అభినందనీయమని, దీనికి కారకులైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తునని మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ అన్నారు. మంగళవారం రామాలయం స్ట్రీట్ ఎదురు సచివాలయానికి సంబంధించి పత్తిఫ్యాక్టరీ, సత్యసాయి దేవాలయం ప్రాంగణంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తురక కిషోర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డిలు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో ముందంజలో ఉండడం మంచి పరిణామమన్నారు. ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడం మున్సిపాలిటీ ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, కౌన్సిలర్లు, కమిషనర్ రమణబాబు ఆధ్వర్యంలో మున్సిపాలిటీని అన్ని సేవల్లో అభివృద్ధి పథంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చవ్వా బాలస్వామిరెడ్డి, ఎజిపి గొర్ల వెంకటేశ్వర్లు (జివి), సచివాలయ కన్వినర్లు సాయి, పల్లెర్ల వీరారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు**

**వెల్దుర్తి:** అర్హులై ఉండి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరివని గుర్తించి వారికి పథకాలు అందజేసేందుకు సీఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పలపాడు, మండాది గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ నవరత్నాల పథకాల ద్వారా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అర్హులై ఉండి ఈ పథకం రాని వారుంటే వారికి కూడా సంక్షేమ పథకాలందించేందుకు అధికారులు, నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అర్హులుంటే వారికి ఉచితంగా ధృవీకరణ పథకాలు అందిస్తున్నారన్నారు. ఇన్ని పథకాలందిస్తున్నా సీఎం జగన్‌కు మనందరం మద్దతుగా నిలవాలన్నారు. మండలంలోని ఉప్పలపాడులో 148, మండాదిలో 235 ధృవీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శీలం సైదారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చిన్నపరెడ్డి చిన మల్లారెడ్డి, లింగారెడ్డి, ఎంపీటీసీ కాంతారావు, వెంకట నారాయణ, చిన సైదారెడ్డి, తహసీల్దార్ కోటేశ్వరరావునాయక్, ఎంపీడీఓ ప్రసాద్, డిటీ రాజశేఖర్‌నాయక్, మేకల కోటిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



నాగులవరంలో లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ బూడిద మంగమ్మ

**మాచర్ల రూరల్:** అర్హత ఉండి జగనన్న నవరత్నా పథకాలు ఇంకా రాని వారందరికీ అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం మండలంలోని అమ్మాని జమ్మలమడక గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ అల్లి సురేష్, ఆర్ఐ నిమ్మల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు తిప్పారెడ్డి గోపాల్‌రెడ్డి, గొబ్బూరి ఆదెయ్య, పరిమళదాసు, మల్లయ్య, గురవయ్యలు పాల్గొన్నారు.



అర్హులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



ఉప్పలపాడులో జగనన్న సురక్షలో పాల్గొన్న నాయకులు, ప్రజలు

**మాచవరం:** ప్రజా సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, జెడ్పీటీసీ జె.శివాయాదవ్ అన్నారు. మండలంలోని తురకపాలెం, శ్రీరుక్మిణీపురం గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. వలంటీర్ల గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమాల్లో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల ప్రత్యేక అధికారి శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దారు ప్రసాద్, ఈఓఆర్‌డీ వెంగళరావు, డీటీ సుబ్బారావు, ఆయా గ్రామ సర్పంచులు షేక్ అల్లాభక్షు, కుర్రా భూలక్ష్మి రామారావు, గ్రామ పెద్దలు ఆప్టికల్ బాషా, దస్తగిరి, కృష్ణ, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

### నేడు జగనన్న సురక్ష

**దుర్గి:** మండలంలోని కంచరగుంట నెహ్రూ నగర్ తండా పంచాయతీ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కంచరగుంట గ్రామ సచివాలయం ఆవరణలో ఉదయం 10గం''ల నుంచి నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు తెలిపారు.

**రెంటచింతల:** రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించి, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం పశర్లపాడు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మీ మంగళవారం తెలిపారు.

**పిడుగురాళ్ల:** పట్టణంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు తెలియజేశారు. పట్టణంలోని సంజీవరెడ్డి నగర్ 01, సంజీవ రెడ్డి నగర్ 02, 3వ సచివాలయం, 4వ సచివాలయం పరిధిలోని 4, 5, 6, 7 వార్డు ప్రజలందరికి ఓవర్ బ్రిడిజ వద్ద గల ఎండీఓ ఆఫీస్ వద్ద నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధగా గొల్లపల్లి డొంక 5వ సచివాలయం పరిధిలోని 8, 10 వార్డులకు హైస్కూల్ వెనుక గల నారాయణ స్కూల్ వద్ద జనగన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

**● మధ్యాహ్నం భోజనం పరిశీలన**

**మాచర్ల రూరల్:** జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, విలువైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని, క్రమం తప్పకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఎంఈఓ అల్లి సురేష్ కోరారు. మంగళవారం మండలంలోని జమ్మలమడక గ్రామంలో జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి మాట్లాడారు.